క్లుప్తంగా

పాల సొసైటీ సభ్యుడికి గోల్డ్ కాయిన్ అందజేత



నూజివీడు: మండలంలోని రావిచర్ల పాల సొసైటీలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో అమలు చేస్తోన్న కల్యాణమస్తు పథకంలో భాగంగా మంగళవారం సొసైటీ సభ్యులకు గోల్డ్‌కాయిన్‌ను అందజేశారు. సొసైటీకి చెందిన వల్లూరి కాశేశ్వరరావు కుమార్తె వివాహం సందర్భంగా ఈ గోల్డ్ కాయిన్‌ను సొసైటీ అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు, మైలవరం క్లస్టర్ మేనేజర్ తుమ్మల యశ్వంత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ అనిల్, డైరెక్టర్ కంభంపాటి సుబ్బారావు, వల్లూరి రత్నశేఖర్, కార్యదర్శి పి.శోభన్ బాబు, బి.శేషగిరి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల భూముల పరిశీలన



ముసునూరు: ముసునూరులోని జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలకు కేటాయించనున్న భూములను నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పరిశీలించారు. సంధ్యపు వాగు వద్ద గతంలో కేటాయించేందుకు గుర్తించిన 7–08 ఎకరాల భూమిని ప్రజలు తిరస్కరించడంతో రైతులు తమ భూమిని వెనక్కు తీసుకుని ప్రభుత్వానికి నగదు చెల్లించేందుకు సుముఖత తెలియజేయడంతో తిరిగి భూసేకరణ అనివార్యమైంది. దీంతో ముసునూరు–నూజివీడు ప్రధాన రహదారిలో రెండు ఎకరాలు, తాళ్లవల్లి రహదారిలో మూడెకరాలు భూమిని అధికారులు గుర్తించారు. మంగళవారం ఆ భూముల్లో సబ్ కలెక్టర్ క్షేత్ర పరిశీలన చేసి, భూమి కొలతల పుస్తకం ఆధారంగా, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ దాసరి సుధ, ఆర్ఐ మాధవ సాయిరామ్, సర్వేయర్ కేపీ సురేష్ బాబు, వీఆర్‌ఓ మస్తాన్ రావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ ఈఏపీసెట్ పరీక్షలు

మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఏపీ ఈఏపీసీఈటీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మొదటి విడతలో ఉదయం జరిగిన పరీక్షకు 216 మంది అభ్యర్థులకు గాను 203 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. రెండో విడతగా మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 215 మంది విద్యార్థులకు గాను 200 మంది హాజరుకాగా 15 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రజాభీష్ట పాలనకు శ్రీకారం చుట్టి నాలుగేళ్లు

మైలవరం: టీడీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, ప్రజాభీష్ట పాలనకు శ్రీకారం చుట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిందని, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగ రాసి, 175కు 151 స్థానాల్లో విజయదుందుభి మోగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి, పోరాట పటిమతో ప్రజలందరి మద్దతుతో జగనన్నకు అందరూ తోడుగా ఉండాలని ఆకాంక్షించారు.

వానరానికి అంత్యక్రియలు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మండలంలోని మూలపాడు జెడ్పీ పాఠశాల సమీపంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై కారు ప్రమాదంలో ఓ వానరం మృతి చెందింది. విషయం తెలుసుకున్న శివసేన కార్యకర్తలు అక్కడకు చేరుకుని వానరానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుంతలో పూడ్చిపెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. ఎక్కడైనా కోతులు ఆహారం కోసం ఇబ్బంది పడినా, మృతి చెందినా 73968 52637కు తెలియ జేయాలని శివసేన కార్యకర్తలు కోరారు.

నేడు వలంటీర్లకు సన్మానం

తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ వలంటీర్ సేవా పురస్కారాలను తిరువూరు మండలంలోని వలంటీర్లకు బుధవారం ఎమ్మెల్యే కే రక్షణనిధి ప్రదానం చేయనున్నారు. ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో మండలంలోని వలంటీర్లకు ఎమ్మెల్యే సన్మానం చేస్తారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: స్థానిక నూజివీడు రోడ్డులోని పొన్నం విజయ కన్వెన్షన్‌లో బుధవారం వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.వాణి తెలిపారు. సాయంత్రం నా గంటలకు నిర్వహించే కార్యక్రమంలో నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

వలంటీర్ల సేవలకు రుణపడి ఉన్నాం



ముసునూరులో సేవ వజ్ర, సేవ రత్నాలతో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు



విస్సన్నపేటలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ముసునూరు: ప్రతి నెలా ఒకటో తేదీ కోడి కూతతో లేచి అవ్వాతాతలను మేల్కొల్పి ఠంచన్‌గా పింఛన్ అందించే వలంటీర్ల సేవలకు రాష్ట్రమంతా వారికి రుణ పడి ఉందని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ రావర్ల కృష్ణకుమారి సుబ్బారావు అధ్యక్షతన మంగళవారం ముసునూరులో వలంటీర్లను సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులతో ఘనంగా సత్కరించారు. ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ల సేవలను ప్రతిపక్షాలు అవహేళన చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, పి.గంగాధరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి నాగ వల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని 15 సచివాలయాల పరిధిలో వలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా వలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుడి ఇంటివద్దకే సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వలంటీర్లు సేవలకు గుర్తింపుగా పురస్కారాలు అందజేసి వారిని గౌరవిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా లబ్ధిదారుడికి అవసరమైన సంక్షేమ పథకాలతో పాటు అనేక సేవలను నేరుగా ఇంటివద్దే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్ ఎంపీపీలు గాజుల శ్రీనివాసరావు, రెడ్డి శ్రీనివాసరావు ఎంపీడీఓ ఎస్. వెంకటరమణ, తహసీల్దార్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూలకాల గురించి తెలుసుకోవాలి



మూలకాలు గురించి వివరిస్తున్న ఉపాధ్యాయుడు ప్రసాద్



నూజివీడులోని గ్రంథాలయంలో పేపర్ క్రాఫ్ట్ బొమ్మలు తయారు చేస్తున్న విద్యార్థులు

మైలవరం: రసాయన శాస్త్రం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, దీనిలోని మూలకాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చిలుకూరివారిగూడెం ఉపాధ్యాయులు డీవీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాలు చదివించారు. అలా గే రసాయన శాస్త్రంలో మూలకాలు ఉపయోగాలు వివరించారు. గ్రంథాలయ సిబ్బంది, సయ్యద్ అహ్మద్, రాంబాబు, కీర్తి పాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: చిన్నతనం నుంచే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రావీణ్యం పొందాలని తిరువూరు గ్రేడ్–1 శాఖా గ్రంథాలయాధికారి కే పద్మావతి సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి ప్రత్యేక శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, తెలుగు భాషానైపుణ్యం, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లిష్, ఖోఖో క్రీడా శిక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు భాషా వికాస సమితి కన్వీనర్ తోట ఉమామహేశ్వరరావు, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

నూజివీడు: పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ ద్వారా బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. అలాగే చదరంగం,క్యారమ్స్ ఆటల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

మండలంలోని గొల్లపల్లిలో ఉన్న గ్రంథాలయంలో మంగళవారం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్ పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల వల్ల కలిగే లాభాలను వివరించారు. గ్రంథాలయాధికారి డొక్కు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవదాయ అధికారుల తీరుపై ఆగ్రహం

నూజివీడు: మండలంలోని గొల్లపల్లి ఆలయానికి చెందిన వేంపాడు అగ్రహారం భూముల విషయంలో దేవదాయ అధికారుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని, వారి దౌర్జన్యాలను రైతుసంఘం కచ్చితంగా ప్రతిఘటిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నరసింహా స్పష్టం చేశారు. గొల్లపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 2003 నుంచి దేవదాయ శాఖ అధికారులపై న్యాయ పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. అయితే అధికారులు హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను డైవర్ట్ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టే ఎలాంటి చర్యలనైనా రైతుసంఘం ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

ఆగిరిపల్లి: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని ఎస్సై ఎస్. చంటిబాబు అన్నారు. స్థానిక నూజివీడు–విజయవాడ రోడ్డులోని పొగడ చెట్ల మండపం వద్ద విజిబుల్ పోలీసింగ్ డ్రైవను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఇందులో భాగంగా పరిమితికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

గ్రామాల్లో మహిళా పోలీసులు విధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై చంటిబాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని 19 సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు గ్రామాల్లో జరిగే సంఘటనలపై నిఘా ఉంచాలన్నారు. వివాదాలు జరిగినపుడు వెంటనే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఏఎస్సై నాయక్ పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఎంపీపీ మెర్సీ వనజాక్షి

విస్సన్నపేట: పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు అందుబాటులో ఉండడంతోపాటు సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మండల పరిషత్ సర్వ సభ్యసమావేశం మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్టీ మేషన్ వేసి చాలా రోజులు అవుతున్న విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకపోవడం, అదే ప్రదేశంలో వేరే వారికి కనెక్షన్ ఇవ్వడంపై ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య విద్యుత్‌శాఖ ఏఈని జాప్యంకు గల కారణం ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ నిలిపివేత సమయంలో ఫోన్ చేసినా అధికారులు స్పందించడం లేదని ఎంపీటీసీ పేర్కొన్నారు. కాగా సర్వసభ్య సమావేశానికి అధికారులు కొంతమంది గైర్హాజరు కావడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, తహసీల్దార్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో పూజలు



పూజల్లో పాల్గొన్న సువాసినీలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో మంగళవారం సువాసిని పూజలు వైభవంగా నిర్వహించారు. సువాసిని పూజలకు శ్రీకాకుళంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం(దేవి ఆశ్రమం) పీఠాధిపతి తేజోమూర్తుల బాల భాస్కరశర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పీఠంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ దేవి కరుమారి అమ్మన్ ప్రతిరూపానికి పీఠాధిపతి కరుమారి దాసు, తేజోమూర్తుల బాల భాస్కరశర్మలు పూజలు చేశారు. వేదికపై ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యాబలూరి లోకనాథ్‌శర్మ దంపతులు, కరుమారి దాసు, తేజోమూర్తుల బాల భాస్కర శర్మలు గురుపూజలందుకున్నారు. అనంతరం కరుమారి అమ్మన్ పూజ, దంపతుల, బాల, కన్యల, సువాసిని పూజలు నిర్వహించారు. పూజల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మావతి పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఒక్కరికీ చీర, జాకెట్, పసుపు, కుంకుమ, గాజులు, పూజా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు జ్ఞానేశ్వర్, బెవర రాము గురుస్వామి, ఎస్ఏఎస్ కళాశాల కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్, కోడూరి సుందరి, చంద్రకళ, పార్వతి, కొండపర్తి చైతన్య పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11కేవీ సాయిపురం కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా కొన్ని ప్రాంతాలలో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం ఎనిమిది నుంచి 10 గంటల వరకు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఏరియా, అనిల్ కాజిల్ అపార్ట్‌మెంట్ ఏరియా, వన్ సెంటర్ ఏరియా, గవర్నమెంట్ కార్యాలయాలం, సాయిపురం కాలనీ, ఎల్‌ఐసీ కాలనీ వరకు కరెంట్ ఉండబోదని ఆయన పేర్కొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): స్టేషన్ సీఐ పి.శ్రీనుకు వచ్చిన సమాచారం మేరకు గుంటుపల్లి రామకృష్ణ నగర్‌లో జరుగుతున్న పేకాట శిబిరంపై తన సిబ్బందితో మంగళవారం రాత్రి దాడి చేశారు. తొమ్మిదిమంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.45వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ పి.శ్రీను తెలిపారు.

భర్త మృతిపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అనారోగ్యంతో ఓ వ్యక్తి అనుమానస్పద రీతిలో మృతి చెందడంపై కొత్తపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేటకు చెందిన పైడిపాటి సీతారత్నం, నాగేశ్వరరావు భార్యభర్తలు. నాగేశ్వరరావు బైండింగ్ పని చేస్తుంటాడు. నాగేశ్వరరావుకు మద్యం సేవించే అలవాటు ఉంది. కొద్ది రోజులుగా నాగేశ్వరరావుకు జ్వరంగా ఉండటంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. జ్వరం కారణంగా బాగా నీరసంగా ఉంటున్న నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం కొత్తపేటలోని షేక్ రాజా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అయితే నాగేశ్వరరావు పరిస్థితి విషయంగా ఉందని వైద్యులు పేర్కొనడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రభుత్వాస్పత్రికి చేరే సరికే నాగేశ్వరరావు మృతి చెందడంతో మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఇంటి ముందు ఉన్న బాలుడి కాలిపైకి ఆటో టైర్ ఎక్కడంతో గాయాలైన ఘటనపై డ్రైవర్‌పై కొత్తపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు జక్కంపూడి గ్రామానికి చెందిన విశాఖ ఇందిర, రాజు భార్యభర్తలు. రాజు గ్యాస్ కంపెనీలో పని చేస్తుంటాడు. ఇందిర కుమార్తె వైష్ణవికి వివాహం కాగా భార్గవ్(2)సంతానం. భార్గవ్ ఈ నెల 21వ తేదీన ఇంటి ముందు ఆడుకుంటుండగా, ఇందిరమ్మ కాలనీ వైపు నుంచి వస్తున్న ఆటో భార్గవ్ కాలిపై నుంచి వెళ్లడంతో గాయమైంది. భార్గవ్‌ను నగరంలోని ఓ ప్రై వేటు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై భార్గవ్ అమ్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రక్షణనిధి



ఏ.కొండూరులో వలంటీర్లకు అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఏ.కొండూరు: అర్హులందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా అందజేస్తున్నామని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం గ్రామ వలంటీర్ల సేవలకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్రా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 290 మంది వలంటీర్లకు వారు చేసిన సేవలను గుర్తించి సేవా మిత్ర అవార్డులు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా గ్రామాల్లోనే ఇళ్ల వద్దకు వెళ్లి పథకాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్యా గనియా, సర్పంచ్ వెంపాటి రజిని, వైస్ ఎంపీపీ శివారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షులు చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల అభ్యున్నతికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



మొర్సుమల్లిలో గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

మొర్సుమల్లి(మైలవరం): అన్నదాతల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం మొర్సుమల్లిలో ది మొర్సుమల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్‌కు అనుబంధంగా రైతుల సౌకర్యార్థం నిర్మించిన గోదాము, రైతుల కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే వసంత, కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా గోదాములు నిర్మిస్తున్నట్లు తెలిపారు. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలుస్తోందన్నారు.

సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభం



సిమెంట్‌రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పిచ్చిరెడ్డి

కనుమూరు(గంపలగూడెం): గంపలగూడెం మండలం కనుమూరులో సచివాలయం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న ఐదు సిమెంట్ రహదారుల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో నిర్మించనున్న సిమెంట్ రహదారులకు సర్పంచ్ మందా మారేశ్వరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల విజ్ఞప్తి మేరకు తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి ఆయా రహదారుల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. సిమెంట్‌రోడ్లు దీర్ఘకాలంగా మన్నేల నిర్మాణంలో తగిన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఇంజినీరింగ్ సహాయకులు గాయత్రీకి ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి సూచించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పగడాల రాజేశ్వరి, ఉప సర్పంచ్ అట్లూరి వెంకట కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చెరుకు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నర్సారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పాల సేకరణపై ప్రత్యేక దృష్టి

సబ్ కలెక్టర్ అదితి సింగ్



సదస్సులో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అదితి సింగ్

మైలవరం: పాల ఉత్పత్తి దారుల నుంచి పాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ తెలిపారు. మైలవరం మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో ప్రమోటర్స్, సచివాలయ సిబ్బంది, రైతులతో జగనన్న పాలవెల్లువపై అవగాహనా సదస్సు మంగళవారం జరిగింది. రైతుల నుంచి పాలు ఎక్కువగా సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాలలో 11 శాతం వెన్న ఉంటే లీటరుకు రూ.88 చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయినా పాల సేకరణలో కొంత అలసత్వం కన్పిస్తుందన్నారు. దీనిపై ప్రమోటర్స్ స్పందిస్తూ ప్రైవేట్ వ్యక్తులు బోనస్ ఇస్తున్నారని, మనం ఇవ్వలేకపోతున్నామని, పశువులకు పోషక విలువలతో కూడిన దాణాను ప్రైవేట్ డెయిరీలు అందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, ఎంపీడీఓ లక్ష్మీకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్. తిరుపతిరావు, వెటర్నరీ ఏడీ హరినాథ్, తహసీల్దారు ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



చాట్రాయిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

చాట్రాయి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందిస్తున్న వలంటీర్ల సేవలు అభినందనీయమని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. మంగళవారం చాట్రాయి జెడ్పీ హైస్కూల్లో గ్రామ వలంటీర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందించే వలంటీర్ వ్యవస్థను అమలు చేసిన ఘనత ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ దామెర ఉషా, ఎంపీటీసీ సంకు శివకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దామెర ప్రసాదుబాబు, చెలికాని బాబ్జీ, పరసా చెన్నారావు, మాదల నరసింహారావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, పామర్తి నాగేశ్వరావు, మోరంపూడి స్వరూపరాణి, తహసీల్దార్ విశ్వనాథరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాల వాహనం పట్టివేత

ముసునూరు: హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి జిల్లాలోని భీమడోలు మండలం ఆగడాల లంకకు కోళ్ల వ్యర్థాలతో వస్తున్న వ్యానును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఎం.కుటుంబరావు తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా చిల్లబోయిన పల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని గుర్తించారు. దీంతో వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవరు మొరు నాగ లక్ష్మణను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అందిస్తున్న దేశిరెడ్డి

చాట్రాయి: రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బూరుగుగూడెం ఆర్‌బీకేలో ఆయన రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాట్రాయిలో వైఎస్సార్ సీపీ నాయకులు దామెర ప్రసాద్‌బాబు, నరసింహారావుపాలెంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఆరుగొలనుపేటలో గ్రామ సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేశారు.

ప్రకటన

[illegible]

రాయప్రోలు శ్రీనివాసరావు

Enrolment Number: 1370/1987

ప్రకటన

[illegible]

రాయప్రోలు శ్రీనివాసరావు

Enrolment Number: 1370/1987